పెద్దపల్లి : మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతున్న బీఆర్ఎస్‌నాయకులు

జూలపల్లి : బీఆర్ఎస్‌లో చేరిన కొత్త ఓటర్లతో రఘువీర్‌సింగ్

పెద్దపల్లి : మాట్లాడుతున్న పెద్దపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి

అభివృద్ధిని చూసి ఓటేయండి

పెద్దపల్లి: జెండా చౌరస్తాలో ప్రచారం చేస్తున్న దాసరి మమతారెడ్డి, కౌన్సిలర్లు

- పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి
- బీఆర్ఎస్‌లో పలువురి చేరిక
- జోరుగా గులాబీ నాయకుల ప్రచారం

పెద్దపల్లి, నవంబర్16: ఎన్నికల వేళ ఆగం కాకుండా అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి కోరారు. పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డికి మద్దతుగా పట్టణంలోని పలు వార్డుల్లో గురువారం ప్రచారం చేశారు. పెద్దపల్లి పట్టణం రూపురేఖలు మార్చిన దాసరి మనోహర్‌రెడ్డిని భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. 26వ వార్డులో పలువురు కుల సంఘాల నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. చైర్ పర్సన్ వారికి గులాబీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో కుక్క నారాయణ, కుక్క అశోక్, కుక్క మైసయ్య, కుక్క నరేశ్, కుక్క నంబయ్య, బోరగాళ్ల రామస్వామి, బోరగాళ్ల చంద్రయ్య, జనగామ లింగయ్య, జోగు కుమార్, కుక్క కొమురమ్మ, కుక్క ఓదెమ్మ ఉన్నార. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, నాయకులు కుక్క కనకరాజు, బొంకూరి కైలాసం, కాసిపాక వాసు, వెన్నం రవి, కుక్క విక్రమ్, పేర్క ప్రేమ్, పల్లె మధు, కుక్క ప్రణయ్, కుక్క అభినవ్, కుక్క శ్రీనాథ్, కుక్క సుమన్, బోరగాళ్ల అరుణ్, సతీశ్, బొంకూరి నరేందర్, శివ విజ్ఞాన్, నంబయ్య, దూడం రమేశ్ పాల్గొన్నారు. పట్టణంలోని జెండా చౌరస్తా, పైడ బజార్, మొయిన్ రోడ్‌లోని దుకాణ సముదాయాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షనాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లలో చేసిన అభివృద్ధి, అంతకు ముందు జరిగిన అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. తాను పెద్దపల్లి బల్దియా చైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మంత్రి కేటీఆర్, ముఖ్యమంత్రి కేసీఆర్ సకారంతో పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని చెప్పారు. కల్లబొల్లి మాటలతో పబ్బం గడిపే ప్రతిపక్షాలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నాజ్మిన్ సుల్తానా మొబిన్, కౌన్సిలర్లు పస్తం హన్మంతు, ఈరబోయిన శ్రీనివాస్, లైశెట్టి భిక్షపతి, చందా రమాదేవి, కొమిరిశెట్టి కనకలక్ష్మి, పూదరి చంద్రశేఖర్, నాంసాని సరేశ్, రేవెళ్లి స్వామి, కో -ఆప్షన్ సభ్యులు ఫహీం, నాయకులు మొబిన్, పైడ రవి, పెంచాల శ్రీధర్, ఖదీర్ ఖాన్, బెక్కం ప్రశాంత్, చంద్రశేఖర్, వాసు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు జైకొట్టిన డ్రైవర్లు, కొత్త ఓటర్లు

జూలపల్లి, నవంబర్ 16 : పదేండ్ల పాలనను కళ్లారా చూస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లు, కొత్త ఓటర్లు బీఆర్ఎస్‌కు జైకొట్టారు. పెద్దాపూర్‌లో శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహ స్వామి ట్రాక్టర్ డ్రైవర్ల అసోసియేషన్‌కు చెందిన 50 మంది సభ్యులు సమావేశమై పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. దాసరి భారీ మెజార్టీ సాధించడానికి ముమ్మరంగా ప్రచారం చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్‌ను కలిసి సన్మానించారు. ఇక్కడ మాజీ సర్పంచ్ పెద్దపల్లి సత్యసాగర్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు పూరెల్ల గంగయ్య, మాజీ ఏఎంసీ డైరెక్టర్ తొగరు శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు సంకెండ్ల లక్ష్మణ్, అసోసియేషన్ అధ్యక్షుడు దాడి నరేశ్, ఉపాధ్యక్షుడు మావురం సాగర్, కార్యదర్శి బొజ్జ వెంకటేశ్, కోశాధికారి చొప్పరి అనిల్, జేకే యాదవ్, బొజ్జ రాయమల్లు పాల్గొన్నారు. చీమలపేట గ్రామానికి చెందిన కొత్త ఓటర్లు బీఆర్ఎస్‌లో చేరారు. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ వారికికి గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ తొంటిపద్మబుచ్చయ్య, బీఆర్ఎస్ మండల గౌరవాధ్యక్షుడు కంది చొక్కరెడ్డి, నాయకులు లంక తిరుపతి, తొంటి రాజేశం, పుల్ల రవి, తొంటి తిరుపతి, గుంటి హరీశ్, చుక్క సంతోశ్, దాసరికొండ సది పాల్గొన్నారు. ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి పెద్దాపూర్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో గ్రామాధ్యక్షుడు పూరెల్ల గంగయ్య, నాయకులు కూసుకుంట్ల రాంగోపాల్‌రెడ్డి, కొండపెల్లి కృష్ణమూర్తి, తొగరు శ్రీనివాస్, కల్లెపెల్లి అంజయ్య, గడ్డమీద శ్రీనివాస్, సంకెండ్ల లక్ష్మణ్, దాడి నాగరాజు, సీపెల్లి అంజయ్య, మద్దెల నరేశ్ పాల్గొన్నారు.

జూలపల్లి : పెద్దాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ కూసకుంట్ల రమాదేవి

జూలపల్లి : పెద్దాపూర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ కూసకుంట్ల రమాదేవి

సుల్తానాబాద్‌లో..

సుల్తానాబాద్, నవంబర్ 16: సుల్తానాబాద్‌లోని 5వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతారమేశ్ గౌడ్, కౌన్సిలర్ పారుపెల్లి జ్ఞానేశ్వరిగుణపతితో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. 11 వార్డులో కౌన్సిలర్ రెవెల్లి తిరుపతి, బీఆర్ఎస్ అధ్యక్షుడు బండ తిరుపతి ఆధ్వర్యంలో, 8 వవార్డులో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిప్పారపు కమలాదయాకర్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పదో వార్డులో కౌన్సిలర్ అనుమాల అరుణబాపురావు, 13వ వార్డులో కౌన్సిలర్, గుర్రాల శ్రీనివాస్, ఒకటో వార్డులో కౌన్సిలర్ పసెడ్ల మమతసంపత్, ఏడో వార్డులో కౌన్సిలర్ కూకట్ల గోపి, గెల్లు ముత్యాలు, గెల్లు మనోహర్‌ల ఆధ్వర్యం లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో నాయకులు డాక్టర్ కలీం, సాజిద్, పెగడ పరుశరాములు, అడేపు అంబదాసు, బైరగోని ప్రభాకర్, వాహిద్, మియ్యాపురం శ్రీనివాస్, సాజిద్, కొయ్యడ రమేశ్, రఫిక్ పాల్గొన్నారు.

విజయరమణారావు తప్పుడు ఆరోపణలు చేయొద్దు

ఓదెల, నవంబర్ 16: గుంపులలో ఎన్నిల ప్రచారానికి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థి విజయర మణారావు చేసిన ఆరోపణలు అవాస్తవాలని, తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు మానుకోవా లన్నారు. గుంపులలో గురువారం వారు మాట్లాడా రు. విజయరమణారావు తప్పుడు ఆరోపణలతో ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శిం చారు. తొమ్మిదేండ్లలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి గుంపుల గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసినట్లు వివరించారు. గ్రామంలో ప్రజలకు మౌలిక సదుపాయాలన్ని మనోహర్‌రెడ్డి హయాంలోనే జరిగినట్లు తెలిపారు. రామ భద్ర ఆలయంతో పాటు గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వైకుంఠధామం, రైతు వేదిక, గ్రామపంచాయతీకి కొత్త భవనం, పల్లె ప్రకృతి వనాలు, పేదలకు సీఎంఆర్ఎఫ్, రైతు బీమా, గొర్రెల పంపిణీ, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు వంటి పథకాలు పేదలకు చెందినట్లు వివరించారు. విజయరమణారావు ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో గుంపులలో తట్టెడు మన్ను కూడా పోయలేదని మండిపడ్డారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేదిలేదన్నారు. ఎవరి హయాంలో ఎంత అభివృద్ధి జరిగిందో చర్చకు రావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, వచ్చే ఎన్నికల్లో 50వేల మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లిలో హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. ఇక్కడ సర్పంచ్ తిప్పారపు చిరంజీవి, ఉపసర్పంచ్ గట్టు మహేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఉప్పుల సంపత్‌కుమార్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు మడ్డి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు గాదం శ్రీనివాస్, గంధం బుచ్చయ్య, మ్యాదరి సంపత్, చందర్‌రావు, సాగర్ల లింగయ్య, పల్లెర్ల అజయ్ తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సెక్టోరల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

పెద్దపల్లి టౌన్ నవంబర్ 16: పెద్దపల్లి అసెంబ్లీ ఎన్నికల విధులు సెక్టోరోల్ అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని రిటర్నింగ్ అధికారి మధుమోహన్ తెలిపారు. గురువారం ఆర్వో కార్యాలయంలో అధికారులకు, ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రూట్ మ్యాప్ విషయంలో సెక్టోరల్ అధికారులు నిబంధనలకు అణుగుణంగా ఉండాలన్నారు. ఈవీఎంలు ఎలా పని చేస్తాయి, వాటిలో బ్యాలెట్ పేపర్స్ ఏవిధంగా లోడ్ చేయాలి, ఈవీఎంల పనితీరు, తదితర అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. ఇక్కడ అదికారులు, ఉద్యోగులున్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన

తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **27 నవంబర్ 2023న మ. 12.30గం. నుండి మ. 3.30 గం. మధ్య** (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	వినియోగదారు పేరు	రుణ A/c నం.	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	రామగుండం	జర్పుల రవీందర్	XXXXXXXXXX5247	48916	20-సెప్టెంబర్-23	13.070	12.800

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ. 12.30 గం. నుండి మ.3.30 గం.** మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్